


# గురివిందా

-అపర్ణ

'మనసా యెటు లోర్తునే...' దగ్గర స్టీరియోమీద సుబ్బలక్ష్మి లాంగ్ ప్లే రికార్డున కార్ట్రిట్జ్ అన్నబోయిన సుందర మూర్తి ఆగిపోయాడు

"నే చదువు మానేస్తాను నాన్నా !"

తెల్లకోటు తగిలించుకుని స్టెతస్కోప్ చేతబట్టి హుందాగా హాస్పిటల్ వార్డుల్లో తిరుగాడే డాక్టర్‌గా– క్లాస్ రూమ్‌లో గంభీర స్వరంతో పాఠాలు చెప్పే లెక్చరర్‌గా– మైక్రోస్కోప్ కింద అద్భుతాల్ని కనిపెట్టే సైంటిస్ట్‌గా– కొన్ని లక్షల కళ్లని కాగలించే వాక్యాల్ని గంగా ప్రవాహంలా దూకించే జర్నలిస్ట్‌గా... కలలు పోగు చేసిన ధరణి నోటిన ఎదురు చూడని మాట.

"ఎందుకమ్మా?!"

కూతుర్ని సోఫాలో తన పక్కగా కూచో బెట్టుకుని శిరసున చేయివేసి లాలనగా అడిగేడు సుందరమూర్తి.

"నేనింక కాలేజీకి పోలేను నాన్నా."

అంతకంటే సమాధానం రాలేదు ధరణి నుంచి.

ఇంటర్ రెండో సంవత్సరం సగమైనా జరక్కుండా ఈ హంసపాదేమిటో అర్థం కాలేదు సుందరమూర్తికి.

"పాఠాలు బోధ బడ్డం లేదా?"

తల అడ్డంగా, కదిలించింది.

"లెక్చెరర్స్ యేమైనా అన్నారా ?"

"వుహుఁ."

"పోనీ క్లాస్‌మేట్స్‌తో గొడవపడ్డావా?"

"... ... ... ..."

"ఒంట్లో కులాసాగా వుండటంలేదా?"

"అదేం కాదు నాన్నా."

ఇబ్బందిగా కదిలింది ధరణి.

"మరి ఎందుకమ్మా అర్థాంతరంగా చదువు మానుకోవాలనే తలంపు కలిగింది?"

పెదవి విప్పలేదు.

"ఈ మధ్య కాస్త పరాకుగా వుంటున్నావని అమ్మ చెబితే చాదస్తం కింద జమ కట్టి కొట్టిపారేశాను. ఈవేళ నీకై నువ్వే... వాణ్ణి. ఇప్పటికే జాగుచేశానేమో, ప్లీజ్ చెప్పు ధరణా !"

"నన్ను వకతను రోజూ వెంటబడి ఏడ్పిస్తున్నాడు. పదిమందిలో వెడుతునప్పుడు మారుపేర్లు పెట్టి పిలుస్తూ అల్లరి పెడుతున్నాడు. ఎలాగో యింత కాలం తట్టుకున్నాను."

కోపం, బాధ, వుక్రోషం, అసహనం అనలమై చెదిరే మనసున పద్మాసనం వేసి వింటున్నాడు సుందరమూర్తి.

"నిన్న నేను యెటు నడిస్తే అటు సైకిల్ తొక్కేసరికి కంగారుపడి రోడ్డువ జారిపడ్డాను. కాలు మడతబడి వెంటనే లేవలేకపోయాను. అక్కడున్న వాళ్లంతా నవ్వారు. చచ్చిపోయాను నాన్నా!... అందుకే నేనింక కాలేజీకి... అసలు బైటకే వెళ్లను నాన్నా !"

"చాచి దవడమీద కొట్టలేకపోయావా అమ్మడూ !"

అర్థం చేసుకోలేకపోతున్నాను. నీమీద ఎన్నో ఆశలు అల్లుకున్నాం నిర్బంధంగా నీచేత నేనేపని చేయించను. నువ్వు చెప్పే కారణం సబబైనదైతే తప్పనిసరిగా నీ యిష్ట ప్రకారమే చేద్దాం."

అనునయంగా చూశాడు సుందరమూర్తి.

"నన్ను... నన్ను... వొద్దులే నాన్నా!"

"చెప్పమ్మా. సిగ్గుపడకు కన్న తండ్రిని. నీ మనస్తాపాన్ని కనుక్కుని విచారించవలసిన

విలవిలలాడి పోయింది సుందరమూర్తి పితృ హృదయం.

"గాల్లో కల్సిపోయిన తిట్లు తప్ప నావల్ల మరేం కాలేదు నాన్నా!"

ధరజ కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లాయి.

"అమ్మడూ!"

నిప్పుల కొలిమి సెగ ఐనాడు సుందర మూర్తి.

పదహారేళ్ల క్రితం తన దాంపత్య నందనంలోకి రాజేశ్వరి మోసుకొచ్చి ఆవిష్కరించిన దేవరహస్యం ధరజ. తండ్రి పోలికని బాలసారె పీటలమీద ఐనవాళ్లంతా బుగ్గలు చిదిమి మెటికలు విరిచినవారే. 'అమ్మడూ' అంటూ పిలుపు మురిపెం చేసుకున్నాడు. ఏ వేలుపు చూసిన చిన్న చూపో– తన వైపు కానీ భార్యవైపు కానీ అంతా యేలకీతీవెల్లాంటి వాళ్లే ఏనాటి ప్రారబ్ధమో కడుపున పుట్టిన బిడ్డకి సంక్రమించింది వయసుకు మించిన శరీరంతో చాలా లావుగా వుంటుంది ధరజ కొంచెం విపరీతంగానే అవుపిస్తుంది. దానికితోడు పదోయేట మశూచి పోసి మొహం గంటు పడింది. ఈ అనాకారితనంతో భవిష్యత్తులో ఎదుర్కోనబోయే సమస్యల్ని వూహించి తన కాళ్లమీద తను నిలబడేలా డొక్కశుద్ధిగా చదువు చెప్పిస్తున్నాడు. ఏ దీవెనల చలవో యెక్కి వచ్చింది. పదోక్లాసు స్టేట్ సెకండ్ వచ్చింది!

భగవాన్, యివాళ యేవిటీ అవాంతరం? ఏవరి సరదాకో తనబిడ్డ కళ్లలో భాష్పాలు సమిధలు కావల్సిందేనా? ఎంతగా తల్లడిలుతోందో అమ్మడి లేత మనసు?

"ఎవరమ్మా అతను?"

"మా కాలేజీ స్టూడెంట్! మా క్లాసే."

"పేరు?"

"కిరణ్."

"అమావాశ్య అని పెట్టవల్సింది!"

ధృతరాష్ట్రుడి ఆక్రోశం సుందరమూర్తి నిలువెల్లా.

"నన్ను యింట్లోనే వుండనివ్వండి నాన్నా!"

"మళ్లీ ఆ మాట అనకు అమ్మడూ! ఆ చదువేనమ్మా నీలో నేను అరచేతుల మధ్య కాపాడుకొస్తున్న దీపం!"

కూతురి చేతుల్ని తన గడ్డం కిందుగా చేర్చుకున్నాడు సుందరమూర్తి.

"నాకు మాత్రం చదువుకోవాలని లేదా నాన్నా?!"

"పరిస్థితి నే చక్కబరుస్తాను. నాలుగు రోజులు అమ్మమ్మగారింటికివెళ్లిరా అమ్మడూ! నిన్ను పంపించమని మళ్లీ నిన్ననే పుత్తరం వొచ్చింది."

తల వూపింది ధరజ.

* * *

"రాజీ!"

అందించిన వక్కపొడి వేసుకుంటూ భార్యని దగ్గరగా పిల్చాడు సుందర మూర్తి.

"కాళ్లూ చేతులు చితగ్గొట్టి వూరవతల పారేసి రావాలనిపిస్తోంది."

"ఆవేశం అనర్థం."

"అమ్మడి మాటలు గుర్తొస్తుంటే పేగు తరుక్కుపోతోంది. పిచ్చి సన్యాసి, యెంత గాయపడిందో! దాని మనుగడకి కావలసిందే మానసిక బలం!"

భర్త కళ్లల్లో బాధోద్వేగాన్ని పంచుకుంటూ నిట్టూర్చింది రాజేశ్వరి.

"ప్రిన్సిపాల్‌తో మాట్లాడి డిస్మిస్ చేయించాలి, యెక్కడా నీళ్లు పుట్టకుండా!"

"దాంతో మరిన్ని పేచీలు తలెత్తుతాయి. అది కడుపులో పెట్టుకుని ఆ ఆకతాయి యే అఘాయిత్యానికైనా తెగిస్తాడు."

"పోనీ అతడితో ముఖాముఖి నేనే తల పడనా?"

"అలాంటి వాళ్ళు యిచ్చే సమాధానాలు యెంతో పొగరు బోతుగా 'నా యిష్టం' అన్న ధోరణిలో వుంటాయి. పెద్దరికం పోతుంది. చిన్నా పెద్దా తారతమ్యం అడుగంటి చేతులు కలిసే పరిస్థితి రావొచ్చు."

"దాన్ని కన్నందుకు ఈ శిక్ష తప్పదా రాజీ?!"

"కోపం చేయకపోతే వొక్క మాట చెబుతాను."

"హుఁ, చూపించాల్సిన వాడి మీదే అది పని చేయడంలేదు!"

భార్య చేతుల్ని గుండెల మీదికి తీసుకుని సగం వాల్చిన కళ్లత చూశాడు సుందర మూర్తి.

"వివరాలు తెలుసుకున్నాను. అరండల్ పేట పార్కు పక్క సందులోనేట వాళ్లుండే యిల్లు. ఒక్కసారి మీరు వెళ్లి అతని తల్లి దండ్రులతో స్వయంగా మాట్లాడితే ఫలితం వుంటుందని ఆశపడుతున్నాను."

"ఎక్కే గుమ్మం దిగే గుమ్మం అప్పుడే ఈ ఆడపిల్ల తండ్రి నొసట వ్రాస్తున్నావా రాజీ?!"

"అంతస్తులు, ప్రతిష్టలు, అభిమానాలు జీవితాలకి అడ్డంపడ కూడదని..."

"తలొంచు తున్నాను!"

భార్య కేసి చూడకుండా పైన తిరుగుతున్న పంకా కేసి మిగిలి పోయాడు సుందర మూర్తి.

* * *

"లోపలికి రావొచ్చా?"

జీప్ దిగి గుమ్మం వెలుపల కొచ్చి నిలబడుతూ అడిగేడు సుందర మూర్తి.

"మీరు..."

బొట్టు లేని ముఖం, భుజాల చుట్టూ నిండుగా కప్పుకున్న ముదురు రంగు నేనేత చీరె. కళ్లకి గోల్డ్‌ఫ్రేం అద్దాలు. పెద్దరికంగా బిగించి ముడివేసుకున్న జుత్తు. సౌమ్యత వుట్టిపడే ముఖం.

"నా పేరు సుందర మూర్తి. టుబాకో కంపెనీలో బయ్యర్‌గా పని చేస్తుంటాను."

చలవ కళ్లద్దాలు కళ్లమీంచి తీయబోయి యెందుకో విరమించు కున్నాడు.

"లోపలికి వొచ్చి కూర్చోండి."

పడక కుర్చీ నో మారు దులిపి వాల్చింది.

"మీరు కిరణ్ అమ్మగారను కుంటాను!"

వింతో పరుషంగా మాటలు దులిపెయ్యాలని తలుస్తూ వొచ్చిన సుందర మూర్తి వైఖరి మారింది.

"వాడు యింట్లో లేదు. యింతక్రితమే స్నేహితులెవరో వొస్తే బైటికి వెళ్లేడు."

హాలు గుమ్మం లోపల నోవారగా నిల్చి పలికింది.

"మీతో మాట్లాడాలని వచ్చాను!"

కనుబొమలు ముడిచింది సుందరమూర్తి కేసి.

"మా అమ్మాయి ధరజ మీ కిరణ్‌తో పాటు అదే కాలేజీలో చదువు కుంటున్నది. మన పిల్లలు సహజంగా ముద్దు మనకి. వాళ్లు చేసే కొంటె చనాలు గొడవలు వకోసారి మన దృష్టికి రాకపోవచ్చు."

పోలోచనగా తల కదిలిస్తూ వక్క న— ఆగాడు సుందరమూర్తి.

"మా అబ్బాయి మీద ఫిర్యాదను కుంటాను!"

ఆ విరామం వృథా కాలేదు ఆమెమంచి.

ఆ మాత్రం గ్రహించలేని మనిషని సుందరమూర్తి భావించలేదు.

"చదువు మానుకుంటాను అనే నిర్ణయానికొచ్చేంతగా నా బిడ్డ మనసు కలత పడింది."

"కిరణ్ చేస్తున్న అల్లరి వల్లనే అంటారు! "

"మీరు చదువుకున్నవారు. స్త్రీలు. నేను రావడంలో ఆంతర్యం మీరు సవ్యంగా అర్థం చేసుకోగలరనే నా నమ్మకం."

"వాస్తవానికి నాకేమీ తెలీదు. మరోలా రభస కాకుండా సరాసరి మీరు యిక్కడికి రావడంవల్ల మంచే జరిగిందనుకుంటున్నాను"

"నిజంగా చాలా థాంక్స్ మీకు "

ఈ గడపలోకి రాకుండా తను అమలు పరచాలనుకున్న దారుణమయిన ఆలోచనలు గుర్తుకొచ్చి సిగ్గేసింది రాజేశ్వరి నిలకడని జ్ఞాపకం చేసుకోకుండా వుండలేకపోయాడు సుందరమూర్తి.

"ఆ చిన్నమాట దొరకలేదు, యిరవై యేళ్ళ క్రితం ఓ ఆడపిల్ల ఓ అబ్బాయి తల్లిదండ్రుల లోగిట్లో నోరు విడిచి తన బాధ వెళ్ళబోసుకుంటే?!... పాపం, ఆ అబ్బాయి అక్కడే వుండి ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ కూచున్నట్లు గూడా జ్ఞాపకం!"

"భ... వా... నీ !"

"భవానీనే, యింకా యెందుకు ఆ నల్ల కళ్ళద్దాలు?! నన్ను మీరు మిమ్మల్ని నేను పోల్చుకున్న దొంగలుగా వూపిరి మానేసి యింతసేపు బ్రతగ్గలం?!"

దశాబ్దాలుగా పోగుపడ్డ వెటకారం భవాని మాటల్లో, కవళికల్లో.

"ఇన్నాళ్ళికి యిలా తారసపడగలమని యెప్పుడూ వూహించలేదు. విచిత్రంగా వుంది!"

తన మాటలు తనకే కృత్రిమంగా పరమ పేలవంగా తోచాయి సుందరమూర్తికి.

"చాలా సహజంగా వుంది నాకు మాత్రం. భూమి గుండ్రంగా వుంటుందనే కోపర్నికస్‌ని నే నెప్పుడూ మర్చిపోను. నాటకీయతనేది మనబోంట్ల జీవితాల్లోంచే అక్షరాల రెక్కలు తొడుక్కుంటుంది సుందరమూర్తిగారూ!"

యెదుటి మనిషిని నిలుమన్న చోట నిలువునా పాతేసే వ్యంగ్యం భవాని కంఠంలో.

# గురివింద

"అపరాధమే జరిగిపోయింది. దూకుడు తప్ప వివేకం లేని యవ్వనపు రోజుల్లో నా ప్రవర్తనకి... సిగ్గుపడుతున్నాను భవానీ!"

"మీ పశ్చాత్తాపం నేను పోగొట్టుకున్న జీవితాన్ని తిరిగి నాకు ఇవ్వగలదా?!"

అద్దాలు తీసిన కళ్ళతో తలెత్తి చూశాడు సుందరమూర్తి.

"ఆ నాడు జరిగిన సంఘటనంకి నా చదువు అర్ధాంతరంగా మానిపించారు మా వాళ్ళు. గోడల మీది కెక్కుతుందనే మధ్య తరగతి ప్రతిష్ఠకి వెరిచి, తెలివి తేటలతో వృద్ధిలోకి రావల్సిన నా జీవితం వో రెండో

## నా గ రి క త

బొడ్డు క్రిందకు
జారిన నాగరికత
యిప్పుడో ఒకసారి
కాళ్ళ దగ్గర
కన్నె ఎడపోతుంది!
అప్పుడు -
మళ్ళీ మనం వెనక్కే

– "జియోలక్ష్మణ్"

పెళ్లి మనిషి జీవితంతో ముడిపడి సమాధి ఐపోయింది. నా తల రాత కళ్ళారా చూస్తున్నారుగా సుందరమూర్తీ !"

"భ...వా...నీ ? !"

"మీరు కాదు. మీ తల్లిదండ్రులంటే యెప్పటికీ క్షమించ లేనంత అసహ్యం నాకు. కాలేజీలో నన్ను మీరు అల్లరి పెడుతున్న సంగతి స్వయంగా మీ అమ్మా నాన్నలతో చెప్పుకో వస్తే తెగించిన దాన్నని ముద్రకొట్టి పంపించిన ఆ పెద్ద మనుష్యుల్ని... ఈ గతం మీ అమ్మాయికి చెప్ప మంటారా సుందర మూర్తీ ?!"

భవాని కాదు, కణ కణ లాడే తామసాన కాకలు దీరి కమలెత్తిన సాక్షాత్తూ కాళిక !

"ప్లీజ్, భవానీ !"

చేతులు జోడించి తల పట్టు కున్నాడు సుందరమూర్తి అవనత వదనంతో

వుద్రేకం మింగుకుంటూ మౌనం వహించింది భవాని

చాలా క్షణాల తర్వాత కంపిత స్వరాన మనసంతా కూడదీసు కుంటూ పలికాడు సుందరమూర్తి –

"సాధిస్తావా భవానీ ?"

"నీచం అన్నది యెవరు చేసినా దానికి కొత్త అర్థం పుట్టుకురాదు. ఇరవై యేళ్ళ క్రితమే ఆ వోపికా కోరికా నావి కాక పోయాయి."

"నీ పట్ల నా అజ్ఞానానికి..."

"నీ బిడ్డలో చూసి నువ్వు అనుభవిస్తున్నావు. ఇంతకంటే పెద్ద శిక్ష నా కయినా మీ కయినా యేం వుంటుంది ? !"

"కిరణ్‌ని తప్పు పట్టాలని కాదు..."

గొణిగాడు నామోషీ వొదుల్చుకోలేక.

"ఆ రాజీ తత్వమే నాకు నచ్చదు నీ బిడ్డ చదువు నీ కెంత ముఖ్యమో, నా బిడ్డ సంస్కారం ప్రవర్తన నాకు అంత ముఖ్యమైనవి. చెవినబడ్డ తర్వాత నా మనసు నొక్క క్షణం కూడా సరిపెట్టుకోలేదు."

సుందరమూర్తికి తనొక మరుగుజ్జులా తోచాడు భవాని యెదుట

"మీరూ నేనూ యెవరం కిరణ్‌ని మందలించ వలసిన అవసరం లేదు."

అర్థం కాలేదు సుందరమూర్తికి.

"మీ అమ్మాయి...ధరణి అన్నారు కదూ, వకసారి మా యింటికి పంపించండి. పరస్పరం సఖ్యంగా స్నేహంగా గౌరవంగా వుండవలసిన అవసరం యేమిటో వాళ్ళే మాట్లాడు కుంటారు. బహుశా నా మీద ఆ పాటి నమ్మకం వుంటుందనే అనుకుంటాను !"

"చచ్చిన పాముని చంపకు భవానీ ! నిన్ను తృణీకరించి నేను మరోసారి వెధవను కాలేను వెళ్లొస్తాను "

వీధి గుమ్మందాకా వొచ్చిన భవాని కళ్ళ గుండా సుందరమూర్తి జీప్ కదిలి పోయింది.

## అంకితం

[ కదిలించే కళకి కరుణించని జీవితానికి నడుమ అభాసు ఐన మహానటి సావిత్రి స్మృతికి ... ]